క్లుప్తంగా

ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం



రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం: ఎన్‌సీసీలో పనిచేయడం ద్వారా క్రమశిక్షణ, అంకితభావం అలవడతాయని నరసాపురం 7 ఆంధ్రా నేవల్ యూనిట్ కమాండర్ జి.భరత్‌భూషణ్ అన్నారు. నేవల్ యూనిట్‌లో సోమవారం 76వ ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండర్ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా ఎన్‌ఎసీసీలో చేరాలన్నారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ద్వారా పలు ఉపయోగాలున్నాయని చెప్పారు. ముఖ్యంగా దేశానికి ఎలాంటి సేవలు చేయాలో అవగాహన కలుగుతుందని చెప్పారు. నరసాపురం ఎన్‌సీసీ నేవల్ యూనిట్ చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నరసాపురం, పెనుగొండ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు 30 మంది రక్తదానం చేశారు. నేవల్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారికి తోపుడు బండి అందజేత



యువకుడికి తోపుడు బండి అందజేస్తున్న తాతాజీ

పాలకొల్లు సెంట్రల్: కాయగూరల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటేష్‌కు వైఎస్సార్ సీపీ దెందులూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ యడ్ల తాతాజీ సోమవారం బ్రాడీపేట 1వ వార్డులో తోపుడు బండి అందించారు. సొంత బండి లేకపోవడం వల్ల ప్రతిరోజు తోపుడు బండి తీసుకుని రూ. 100 అద్దె చెల్లిస్తూ ఇబ్బందులు పడుతున్నాడని స్థానికులు చెప్పడంతో వెంకటేష్‌కు బండి అందించానని తాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు యలకల రంగ, జామాను షణ్ముఖరావు, మన్నేపూరి శ్రీనివాస్, కర్రి సాగర్, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, ఉనికెల శ్రీను, జోగి వెంకటేశ్వరరావు, పాలపర్తి కృపానాథ్, ఉండ్రాజవరపు రవి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మల్లిపూడిలో ప్లాస్టిక్ డబ్బాలు అందజేస్తున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాలకృష్ణారెడ్డి

పెనుమంట్ర: ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మల్లిపూడి వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుడిమెట్ల గోపాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ అందజేసిన చెత్తబుట్టలను గృహిణులకు అందజేసారు. తడి, పొడి చెత్తను వేర్వేరు డబ్బాలలో వేసి పరిసరాలను కాలుష్యం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కన్వీనర్ గుడిమెట్ల ఎల్లారెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ జీఎస్ సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌కు విశిష్ట పురస్కారాలు



అవార్డులు స్వీకరిస్తున్న వాకర్స్ క్లబ్, పాలకొల్లు సభ్యులు

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య, సామాజిక సేవా రంగాలకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వాకర్స్ క్లబ్, పాలకొల్లుకు విశిష్ట సేవా పురస్కారాలు లభించాయి. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు లయన్స్ ఆడిటోరియంలో వాకర్స్ జిల్లా 201 వార్షిక ముగింపు సదస్సులో పాలకొల్లు వాకర్స్ క్లబ్‌కు ఉత్తమ క్లబ్, ఉత్తమ ప్రెసిడెంట్, ఉత్తమ సెక్రటరీ అవార్డులు లభించాయి. వాకర్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు సుంకర రవీంద్ర, జిల్లా గవర్నర్ ఎస్ కృష్ణమూర్తి చేతుల మీదుగా అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ రావు, కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకరరావు అవార్డులు అందుకున్నారు. జిల్లా మాజీ గవర్నర్లు ఆకి రామకృష్ణ, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

పాలకొల్లు సెంట్రల్: ప్రపంచంలో అత్యంత విలువలు కలిగిన లిఖిత రాజ్యాంగం మన భారత రాజ్యాంగమని ప్రముఖ న్యాయవాది జీవీ సుబ్బారావు తెలిపారు. సోమవారం స్థానిక బీఆర్ఆర్ అండ్ జీకేఆర్ ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందని తెలిపారు. కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహరావు, ఎడ్యుకేషన్ అడ్వైజర్ నందుల సీతారామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కె రాంబాబు, టి రాదా మాధవి, వి శామ్యూల్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక పూజలు



పెనుగొండ: కేదారీ ఘాట్‌లో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు



పెనుగొండ: సిద్ధాంతం వశిష్ట గోదావరిలో కేదారీఘాట్ వద్ద కార్తీక దీపాలు వదులుతున్న భక్తులు

పెనుగొండ: తెల్లవారుజామున పౌర్ణమి ఘడియల ఉండడం, కార్తీక సోమవారం రెండూ కలిసి రావడంతో సిద్ధాంతం కేదారీఘాట్ వద్ద భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తులు బారులు తీరి, కార్తీక స్నానాలు ఆచరించి, వశిష్టాగోదావరిలో కార్తీక దీపాలు వదిలారు. కేదారీ ఘాట్ వద్ద నూతనంగా ప్రతిష్ఠించిన శివలింగానికి అభిషేకాలు నిర్వహించి, తులసీ పూజలు చేసి కేదారేశ్వరుని దర్శించుకున్నారు. ఆచంట రామేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. పెనుగొండ శ్రీనగరేశ్వర మహిషాసుర మర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలోనూ, వాసవీ శాంతి థాంలోనూ, వడలి అగస్తేశ్వర స్వామి ఆలయంలో, సిద్ధాంతం నందీశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు భారీగా వచ్చి దర్శనం చేసుకున్నారు. సోమవారం రాత్రి ఆలయాల వద్ద దీపాలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు.

పంచారామక్షేత్రంలో..

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం క్షీరారామరామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో ఆలయం పులకించింది. సోమవారం వేకువజామున రెండు గంటల నుంచి మహిళలు కాలువ స్నానాలు చేసి కాలువలో కార్తీక దీపాలు వదిలి అనంతరం క్షీరారామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి మహాన్యాస పూర్వక అభిషేకాలు చేయించుకునే భక్తులతో ఆలయం కిటకిటలాడింది. గోశాల వద్ద భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. సుమారు 50 వేల పైబడి భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్థానిక రేపాక వారి సత్రంలో భక్తులకు దాతల సహకారంతో దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీకమాస నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. క్షీరారామలింగేశ్వ స్వామి సేవా సమితి, యునైటెడ్ కాపు క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పాలు, ప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ఆలయ సిబ్బంది, వివిధ సేవా సంస్థల సభ్యులు సేవలను అందజేశారు.

పంచారామ క్షేత్రంలో విశేష పూజలు

పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) దంపతులు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు చేశారు. అంతరాలయంగాని పార్వతి జనార్ధనస్వామి, శ్రీలక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకస్వాములు గుడాల గోపి దంపతులను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం శ్రీ క్షీరారామలింగేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో, యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాదం పాలు వితరణ కార్యక్రమాలను గుడాల గోపి ప్రారంభించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వనుం సత్యకళ్యాణి, ట్రస్టు బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఈవో యాళ్ల సూర్యనారాయణ, ట్రస్టీలు నీలంశెట్టి సత్యప్రసాద్, చింతా కాత్యాయిని, ముంగండ అన్నవరం, సేవా సమితి అధ్యక్షుడు శిరం ఆనంద్ పాల్గొన్నారు.

వాయుత్రిలింగ క్షేత్రాల్లో....

వాయుత్రిలింగ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందిన శివదేవుని చిక్కాలలో పార్వతీ సమేత శివదేవస్వామిని కార్తీక సోమవారం పురస్కరించుకుని భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకున్నారు. సంతాన ప్రాప్తి కోసం దంపతులు అభిషేకాలు చేయించుకుని, ఆలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు.

కిటకిటలాడిన దుర్గాలక్ష్మణేశ్వరుని ఆలయం

నరసాపురం రూరల్: కార్తీక సోమవారంను పురస్కరించుకుని మండలంలోని లక్ష్మణేశ్వరంలో దుర్గా లక్ష్మణేశ్వరస్వామి ఆలయంలో వేకువజాము నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. మండలంలోని కొప్పర్రు, ఎల్బీ చర్ల గ్రామాల్లోని శివాలయాల్లో కూడా పౌర్ణమి నోములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పాలకొల్లు సెంట్రల్: మహన్యాసపూర్వక అభిషేకాల్లో కూర్చున్న భక్తులు



పాలకొల్లు అర్బన్: పంచారామ క్షేత్రంలో భక్తులకు పాలు వితరణను ప్రారంభిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



నరసాపురం రూరల్: దుర్గా లక్ష్మణేశ్వరుడి ఆలయంలో కార్తీక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

భారీ అన్న సామారాధన

లక్ష్మణేశ్వరం గోపురం వద్ద కార్తీకమాసాన్ని పురస్కరించుకుని రెండవ సోమవారం పితానిమెరక గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించిన కార్తీక అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం సారవ గ్రామానికి చెందిన ప్రజల ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కంకటాల పెద్దిరాజు, ఈవో చాగంటి సురేష్‌నాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ, చింతపల్లి త్యాగరాజు, ముదునూరి సాయిరాజు పాల్గొన్నారు.

ఘనంగా పాండురంగ స్వామి కల్యాణోత్సవం

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలంలోని కేపీపాలెం సముద్ర తీరంలో వేంచేసియున్నన్న రుక్మాబాయి సమేత పాండురంగస్వామి కల్యాణ మహోత్సవం, 14వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్తీమాస పౌర్ణమిని పురస్కరించుకుని స్వామి కల్యాణాన్ని ఆలయ ధర్మకర్తలు అందే రంగారావు, కృష్ణవేణి దంపతుల కుటుంబ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అందే కాశీ విశ్వేశ్వరరావు ధన సహాయంతో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పాండు రంగస్వామి కల్యాణం సందర్భంగా సాయంత్రం సాగర హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



యలమంచిలిలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్, ఎంపీడీఓ

యలమంచిలి: మత ప్రచారంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో అగాపే చారిటబుల్ ట్రస్ట్ పనితీరు అమోఘమని తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్, ఎంపీడీఓ చివటం త్రిశూల పాణి అన్నారు. మండలంలోని బూరుగుపల్లికి చెందిన అగాపే చారిటబుల్ నూతనంగా తయారు చేసిన 2024 క్యాలెండర్‌ను సోమవారం వారు ఆవిష్కరించారు. ట్రస్ట్ చైర్మన్ పమ్మి లాజరు, పాస్టర్ పాలపర్తి ఎజ్రా మండల వ్యవసాయాధికారి చిందులూరి దేవి, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం మళ్ల సోని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ హసీనా పాల్గొన్నారు.

త్రిలింగ క్షేత్రాలను దర్శించుకున్న ఎమ్మెల్యే రంగనాథరాజు



ఉమావాసుకి రవిసోమేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: జిల్లాలో త్రిలింగ క్షేత్రాలుగా పేరుగాంచిన జుత్తిగ ఉమావాసుకి రవిసోమేశ్వరస్వామి, నత్తారామేశ్వరం రామలింగేశ్వరస్వామి, లక్ష్మణేశ్వర స్వామి ఆలయాలను సోమవారం కార్తీకమాసం పర్వదినం పురస్కరించుకుని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఏకకాలంలో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో శ్రీరంగనాథరాజుకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జుత్తిగ, నత్తా రామేశ్వరం గ్రామాల సర్పంచ్‌లు తమనంపూడి వీర్రెడ్డి, వెలగల ధర్మారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కొవ్వూరి చిన్నారెడ్డి, పెనుగొండ ఏఎంసీ డైరెక్టర్ కర్రి రామారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రి రామలింగేశ్వరరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, తమనంపూడి అయ్యప్పరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు, వైఎస్సార్ సీపీ మాజీ వైస్ చైర్మన్ గుడిమెట్ల మురళీసాయిరెడ్డి, కర్రి ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: క్రీడలలో జిల్లా విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సోమవారం నెగ్గిపూడి వేణుగోపాల ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మార్టేరు యూత్ బాస్కెట్‌బాల్స్ అసోసియేషన్ మానవత స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకవన సమారాధనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులకు ప్రభుత్వ సహాయంతో పాటు అవసరమైతే వ్యక్తిగత సహాయాన్ని అందజేస్తామనని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఇటీవల తూర్పుగోదావరి జిల్లా రాయవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ -17 బాస్కెట్‌బాల్ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ ట్రోఫీని అందజేసారు. ముందుగా మార్టేరుకు చెందిన ప్రముఖ క్రీడాకారుడు నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్నరెడ్డి వరలక్ష్మి దంపతుల ఉసిరిచెట్టు వద్ద పూజా కార్యక్రమాలు చేసారు. కార్యక్రమంలో విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, పెనుగొండకు చెందిన ప్రముఖ వైద్యులు కలిదిండి రామచంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లం బులిరెడ్డి, మానవతా సంస్థ జిల్లా సభ్యులు కర్రి సత్యనారాయణమూర్తి, చిర్ల సూర్యనారాయణరెడ్డి, బాణాల శ్రీనివాస్‌రెడ్డి, యూత్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి, కర్రి మురళీ శ్రీనివాసరెడ్డి, ఎస్ సత్యనారాయణరెడ్డి, సోమిరెడ్డి , గుడిమెట్ల రామారెడ్డి, మార్టేరు, నెగ్గిపూడి ఎంపీటీసీ సభ్యులు అనురాధ జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మారెడ్డి, పెనుగొండ లక్ష్మి, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, అల్లం సాయిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకోవాలి



సభలో మాట్లాడుతున్న సర్పంచ్ తాడేపల్లి బేబి

తాడేపల్లిగూడెం రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ తాడేపల్లి బేబి అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం మండలంలోని కొమ్ముగూడెం, పట్టెంపాలెం గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ముగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సభలో సర్పంచ్ బేబి మాట్లాడారు. బీజేపీ నియోజకవర్గ కో-కన్వీనర్ రామగాని భాస్కర సత్యనారాయణ మాట్లాడుతూ కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రేషన్ డిపోల ద్వారా ఉచితంగా బియ్యాన్ని అందించి, అందరి ఆకలి తీర్చిందన్నారు. ఈ పథకాన్ని పొడిగించడం జరిగిందన్నారు. ముద్ర యోజన ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపర్చిందన్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్, విశ్వకర్మ యోజన, ఉపాధి హామీ వంటి ఎన్నో పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వీటిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శి బి.ఫణికుమార్, డాక్టర్ శ్రీహర్ష, బీజేపీ మండల అధ్యక్షుడు పత్సా రామకృష్ణ, గ్రామ నాయకుడు నల్లూరి శ్రీనివాస్, డ్వాక్రా సీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అందరూ ఓటరుగా నమోదు కావాలి



తాడేపల్లిగూడెం తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: నియోజకవర్గంలో 2024 జనవరి 1వ తేది నాటికి 18 ఏళ్లు నిండినా, నిండనున్న యువతీ, యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య అన్నారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎన్‌రోల్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (స్వీప్) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా తిరిగి తహసీల్దార్ కార్యాయలం వరకు విద్యార్థులతో ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చెన్నయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందరూ ఓటరుగా నమోదు చేయించడంతో పాటు ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందన్నారు. ప్రతి కళాశాలలోనూ ఎలక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు చేసి, 18 ఏళ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారి ఎ.దుర్గేష్ మాట్లాడుతూ యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, మున్సిపల్ ఆర్ఐలు కే.శ్రీనివాస్, జయరామ్, బీఎల్వోలు, సూపర్‌వైజర్లు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

నరసాపురం రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారంలో భాగంగా గ్రామ స్థాయిలో ప్రజలకు వాటిని తెలియజేసేందుకు నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మల్లవరంలో గ్రామ సభను నిర్వహించారు. సర్పంచ్ గొట్టుముక్కల సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీడీవో వీకే వీరభద్రరావు పలువురు నేతలు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు అందరికీ ఇళ్లు, పౌర సరఫరాల ద్వారా అందజేస్తున్న బియ్యం తదితర పథకాలను వివరించి వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరావు (పీవీఆర్), డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్ పాల్గొన్నారు.

వాసవీ ఆలయంలో వేలం

పెనుగొండ: పెనుగొండ శ్రీనగరేశ్వర మహిషాసుర మర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంల సంవత్సర కాలం పరిమితికి టెండర్లు ఆహ్వానించి, నిర్ణయించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీల కంఠం తెలిపారు. సోమవారం నిర్వహించిన సీల్ టెండర్లలో కిరాణా సామగ్రి, కూరగాయలు, పూల దండలు తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ముందుకు వచ్చిన వారిని వేలంలో ఖరారు చేసినట్టు తెలిపారు. రెండేళ్ల పాటు కొబ్బరి చెక్కలు సేకరణ హక్కుకు నిర్వహించిన వేలంలో రూ.1,21,000, వస్త్రాల సేకరణకు నిర్వహించిన వేలంలో రూ.3,80,000 చెల్లించేలా గుత్తేదారులు ముందుకు వచ్చినట్లు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

నరసాపురం రూరల్: మొగల్తూరు పంచాయతీ పరిధిలో పెద్ద గొల్లగుడెం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న దిగమర్తి శ్రీనివాస్ (58) సోమవారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. ఆదివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ నరసాపురం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు కలరు. ఆచంటకు చెందిన శ్రీనివాస్ మొగల్తూరు మండలం పలు పాఠశాలల్లో పనిచేశారు. ఎంఈవోలు శామ్యూల్ జాన్, జాన్ ప్రభాకర్, పుష్పరాజ్యం, పాఠశాల స్థలదాత, మండల ఉపాధ్యక్షుడు కై ల సుబ్బారావు, సర్పంచ్ పడవల మేరీ, బోణం నాగలక్ష్మి, నర్సింహరావు, యూటీఎఫ్ నాయకుడు సీహెచ్ శ్రీనివాస్, కొల్లాటి బ్రహ్మయ్య, ధర్మారావు, చింతపల్లి కృష్ణమోహన్, పలువురు ఉపాధ్యాయులు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

వృద్ధులకు విశ్వమానవ వేదిక సేవలు భేష్



విశ్వమానవ వేదిక అధ్యక్షుడు మల్లుల సురేష్, డాక్టర్ జ్ఞానేశ్వరి దంపతులను సత్కరిస్తున్న గుడాల గోపి

పోడూరు: పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో వృద్ధులకు విశ్వమానవవేదిక అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపి అన్నారు. వేడంగిపాలెంలో సోమవారం విశ్వమానవ వేదిక వృద్ధాశ్రమం ప్రధాన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీహెచ్.సత్యనారాయణమూర్తి(బాబ్జి) ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు విశ్వమానవ వేదిక అధ్యక్షుడు మల్లుల సురేష్ అధ్యక్షత వహించారు. సభలో ఇన్‌ఛార్జి గుడాల గోపి, డాక్టర్ బాబ్జి, టీటీడీ బోర్డు సభ్యులు మేకా శేషబాబు, జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. పాలకొల్లు నియోజవర్గంలో నిరాదరణకు గురైన వృద్ధులను ఆదరించేలా వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ఇళ్ల వద్ద ఉంటున్న ఒంటరి వృద్ధులకు ప్రతీరోజూ ఇంటింటికే భోజనాలు పంపించడం అభినందనీయమన్నారు. మల్లుల సురేష్, డాక్టర్ జ్ఞానేశ్వరి దంపతులను ప్రముఖులంతా సత్కరించారు. వృద్ధులకు ప్రముఖుల చేతులమీదుగా దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కపర్ధి, చింతపల్లి గురుప్రసాద్, సర్పంచ్ చెల్లబోయిన శారద, మాజీ సర్పంచ్ యర్రంశెట్టి పద్మారావు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘ భవనం ప్రారంభం



నాయీ బ్రాహ్మణ సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి

యలమంచిలి: యలమంచిలిలో ప్రభుత్వ ఖాళీ స్థలంలో నూతనంగా నిర్మించిన నాయీ బ్రాహ్మణ సంఘ భవనాన్ని సోమవారం ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిధుల కోసం ఆరాట పడకుండా సొంత నిధులతో సంఘ భవనం నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దేవరకొండ ఆంజనేయులు, స్థానిక సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చివటపు నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దొంగ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బాలికలకు అండగా నిలవాలి

పెనుగొండ: బాలికల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఐసీడీఎస్ పెనుమంట్ర ప్రాజెక్టు సీడీపీవో ఎ కృష్ణకుమారి అన్నారు. సోమవారం పెనుగొండ మేకా వారి వీధిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పెనుగొండ సెక్టార్ సూపర్‌వైజరు ఎం విజయకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు 6,7 వార్డుల్లో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే'

నరసాపురం: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని 6,7 వార్డుల్లో నిర్వహించనున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు భూసరపు జయ చెప్పారు.

వ్యాసరచనలో దండగర్ర విద్యార్థి ప్రతిభ

తాడేపల్లిగూడెం రూరల్: ఖాదీ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలంలోని దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గిద్దా లక్ష్మీనాగశైలజ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. దేశవ్యాప్తంగా ఈపోటీలు నిర్వహించారని తెలిపారు.

అప్సడా వైస్ చైర్మన్ రఘురాంకు సత్కారం

నరసాపురం రూరల్: ఏపీ ఆక్వా రంగంలో అభివృద్ధి, రొయ్యల ఉత్పత్తి తదితర అంశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్‌కు దక్కిన అవార్డును అప్సడా వైస్ చైర్మన్ వడ్డే రఘురాం ఇటీవల ముంబైలో అందుకున్నారు. అవార్డు అందుకున్న రఘురాంను సోమవారం తాడేపల్లిగూడెంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత అప్సడా వైస్ చైర్మన్ రఘురాం మాట్లాడుతూ పీసీటు కమ్యూనికేషనల్ విభాగంలో ఈ పురస్కారాన్ని ఏపీకి దక్కిందన్నారు. సంచారజాతుల సంఘం నాయకులు పెండ్ర ముసలయ్య, వంశీ, స్వామి పాల్గొన్నారు.

రుద్రభూమిలో పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ



పండితవిల్లూరు రుద్రభూమిలో పరమేశ్వరుని విగ్రహం ప్రతిష్ఠ కార్యక్రమంలో గ్రామస్తులు

పోడూరు: పండితవిల్లూరులోని రుద్రభూమిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా రుద్ర భూమిలో నూతనంగా పరమేశ్వరుని విగ్రహం ప్రతిష్ఠించారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఊరేగింపు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఇందుకూరి శ్రీనివాసరాజు ప్రోద్బలంతో మామిడిశెట్టి వెంకటేశ్వరరావు తన భార్య లక్ష్మీదుర్గ జ్ఞాపకార్థం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.